بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 20.10.2017 (TELUGU)**

**ప్రవక్తలకే గర్వ కారణమైన మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలలో నడవనిచో నాకీ వరము లభించుట అసాధ్యము. ఇతరులకు చెప్పే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించిన తరువాత పవిత్ర ఖుర్ఆన్‌ను మనమెంత వరకు ఆచరించుచున్నాము. ఇది కూడ బైఅత్‌లో ఒక భాగమే. మనము సత్యమును ఎంత వరకు పాటించుచున్నాము. న్యాయమును ఎంత వరకు అవలంభించుచున్నాము. ప్రజా హక్కుల చెల్లింపులో మనమెంత వరకు కృషి చేయుచున్నామని మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను.**

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 20.10.2017 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్, మార్డన్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ముస్లిముల స్థితి దిగజారనిచో, నిజమైన ఇస్లాం నుండి వారు దూరము కానిచో నేను రావలసిన అవసరమేముండెనని తెలిపిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పంక్తిని నేను గత ఖుత్బాలో ప్రవేశపెట్టి యుంటిని. ముస్లిముల విశ్వాస స్థితులు చాలా బలహీనమైనవి. ఇస్లాం భావము, ఉద్దేశము వారికి తెలియదు. ఇస్లాంనకు విరుద్ధముగా మాలో ఏ విషయమున్నదని వారు భావిస్తారు. లాఇలాహ ఇల్లల్లాహ్ అంటారు, నమాజులు చదువుతారు, ఉపవాసములుంటారు, జకాత్ కూడ చెల్లిస్తారు. కాని వారి కర్మలన్నియు సత్కర్మలు కావని నేను చెప్పగలను. అవి సత్కర్మలైనచో వాటి ఫలితములెందుకు వెలువడడం లేదు. అన్ని రకాల పీడనము, కపటము నుండి దూరమైనప్పుడే అవి సత్కర్మలనబడును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేడు ముస్లిం దేశములలోనే అందరి కంటే ఎక్కువ అశాంతి గలదు. ఒకరు మరొకరి తలలు నరుకుంటున్నారు. లాఇలాహ ఇల్లల్లాహ్ చదువుచు లాఇలాహ ఇల్లల్లాహ్ చదువుచున్న వాని తల నరుకును. అతని హక్కు హరించును. అతనికి నష్టము కలిగించుటకు ప్రయత్నించును. వీరు చేయుచున్నది పవిత్ర ఖుర్ఆన్ బోధ ప్రకారమున్నదా. వీరు ఆచరించుచున్న ఇది ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమా ? ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శము గురించి హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా తెలిపినది స్వర్ణక్షరాలతో లిఖించదగినది. كَانَ خُلُقُهُ الْقُرْآنُ (కాన కులుఖుహుల్ ఖుర్ఆన్) అనగా వారి జీవితము, వారి దైనందిన కార్యక్రమములను తెలుసుకొనుటకు పవిత్ర ఖుర్ఆన్ పఠించుము. అందులో వివరములు గలవు. తమను విశ్వసించే వారు నినాదాలు చేయుటకు కాక అనుసరించుటకు వారి ఆదర్శమును నెలకొల్పిరి. అల్లాహ్ తఆలా ఇట్లు కూడ తెలిపెను. కేవలం లాఇలాహ ఇల్లల్లాహ్ అనడంతో నాతో నిజమైన సంబంధము ఏర్పడదు. నా ప్రేమను పొందాలంటే నా ప్రియుడైన ప్రవక్తను అనుసరించుము. అతని అడుగుజాడలలో నడుచుకొన్నచో నా ప్రియులగుదురు. అప్పుడు అల్లాహ్ తఆలా సన్నిధిలో స్థానము లభించును. లేనిచో మీ నినాదములు నిరాధారణమైనవి. అల్లాహ్ తఆలా ఇట్లనెను. قُلۡ اِنۡ كُنۡتُمۡ تُحِبُّوۡنَ اللّٰهَ فَاتَّبِعُوۡنِىۡ يُحۡبِبۡكُمُ اللّٰهُ وَيَغۡفِرۡ لَـكُمۡ ذُنُوۡبَكُمۡ‌ؕ وَاللّٰهُ غَفُوۡرٌ رَّحِيۡمٌ అనగా నీవిట్లనుము. మీకు అల్లాహ్ పట్ల ప్రేమ యున్నచో నన్ను అనుసరించుము. మీరు చేసిన దోషములను అతడు క్షమించును. అల్లాహ్ నిశ్చయముగా చాలా క్షమాగుణప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి. అల్లాహ్ తఆలా ప్రేమికుల పరిస్థితి నేటి ముస్లిముల వలె నుండునా? అల్లాహ్ తఆలా ప్రియులు, సమీపులని సామాన్య ప్రజలు భావించుచున్న మత పండితులే అందరి కంటే ఎక్కువ ప్రపంచములో అశాంతి సృష్టించుచున్నారు. అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు పంపిన ఒక వ్యక్తి ఖుర్ఆన్, సున్నత్ వాస్తవమును తెలుపుటకు రావలెనని నేడు ముస్లిముల సాధారణ స్థితి ఆశించుచున్నది. మత పండితులు స్వయాన ఈ విషయమును వినుటకు సిద్ధముగా లేరు, ప్రజలను విననివ్వరు. అల్లాహ్ తఆలా తరపున అవతరించిన వ్యక్తిని అవిశ్వాసుడని ప్రకటించి ప్రజలలో భయాందోళన, మోసపూరిత

వాతావరణము సృష్టించారు. తమ ఇహలోక కోరికలను పూర్తి చేసుకొనుటకు, తమ ఆడంబరము కొరకు జమాఅత్‌ను స్థాపించారని ప్రతి రోజు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నిందించడం జరుగుతుంది. కాని వారు ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికులని, వారి శాసనమును పూర్తి చేయుటకు అల్లాహ్ తఆలా మసీహ్‌ని పంపెనని మనకు తెలుసు. పవిత్ర ఖుర్‌ఆన్ జ్ఞానములు, భావములు మనకు వారి ద్వారా తెలిసినవి. ప్రతి సందర్భమున వారు పవిత్ర ఖుర్‌ఆన్ బోధన ఆధారముగా మనకు మార్గదర్శనము చేసిరి. ఈ సూక్తి قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِىْ يُحْبِبْكُمُ اللّٰهُ ని వివిధ సందర్భములలో విభిన్న రకాలుగా విభిన్న భావలములలో వారు తెలిపిరి. అల్లాహ్ తఆలా సన్నిధిని ప్రసాదించి, అతని ప్రీతి పాత్రునిగా చేయు విషయములే అశాంతి, మోసము నుండి రక్షించును. తమను రక్షించుకొనుటకు, తమ దేశములలో శాంతి స్థాపించుటకు, ఇస్లాం వైభమును ప్రపంచమునకు చాటిచెప్పుటకు ముస్లిములకు మరో దారి లేదు. ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను నిజమైన రీతిలో అనుసరించినప్పుడే సత్ఫలితములు వెలువడును. లనిచో లాఇలాహ ఇల్లల్లాహ్ నినాదము లేదా ముహమ్మద్ రసూలుల్లాహ్ నినాదము కూడ ప్రయోజనము కలిగించదు.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి. నేనిప్పుడు ఈ సూక్తి విశ్లేషణ గూర్చి హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పలు పంక్తులను ప్రవేశపెట్టెదను.

హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇహలోకమే ముస్లిముల మధ్య వర్గపోరుకు కారణమైనది. అల్లాహ్ తఆలా ప్రీతి ఉద్ధేశమైయున్నచో ఫలానా వర్గ నియమ నిబంధనలు స్పష్టముగా యున్నవని దానిని స్వీకరించి ఆచరించేవారు. కానిప్పుడు ప్రపంచ ప్రేమ వలన దుష్టత్వము ఏర్పడుచున్నందున ఇటువంటి వారిని ముస్లిములని ఎట్లందురు. వారి నడవడి ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలలో లేదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِىْ يُحْبِبْكُمُ اللّٰهُ అనగా మీరు అల్లాహ్ తఆలాను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము, అల్లాహ్ తఆలా మిమ్ములను మిత్రులుగా చేసుకొనును. కానిప్పుడు అల్లాహ్ తఆలా ప్రేమ బదులు, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణ బదులు ప్రపంచ ప్రేమకు ప్రాధాన్యతనిచ్చుచున్నారని వారు (అ) తెలిపిరి. ఇది ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణా? ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇహలోక ప్రేమికులా? నవూజుబిల్లాహ్ వారు వడ్డీ తీసుకునేవారా లేదా దైవాదేశముల పట్ల నిర్లక్ష్యము వహించువారా. మఆజల్లాహ్ వారిలో దాంబికముండెనా, చెడును విని సమ్మతించేవారా, ప్రపంచమునకు ధర్మముపై ప్రాధాన్యతనిచ్చేవారా గ్రహించగలరు. వారి సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును ఆచరించుట అనుసరణ అనబడును. అప్పుడు అల్లహ్ తఆలా ఏ విధముగా కరుణించునో చూగడలరు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కాని నేడు ముస్లిముల వాస్తవ స్థితికి అల్లాహ్ తఆలా స్పందన సాక్ష్యము విరుద్ధముగా యున్నది. వారి స్థితి క్షీణించినదని అది సాక్ష్యముగా నున్నది. దేశములు పరస్పరం జగడమాడుచున్నవి. ముస్లిం దేశములు మరో ముస్లిం దేశములకు వ్యతిరేకంగా యుద్ధము చేయుటకు ముస్లిమేతరుల వద్దకు వెళ్లి సహాయమగుడుచున్నారు. ఈ చిత్రమును చూపుచు మీరు పర్సపరం విడిపోయి యున్నారు, అల్లాహ్ తఆలా శుభమును ఎలా పొందగలరని హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి.

నిజమైన పుణ్యము ఎలా లభించునని తెలుపుచు హ|జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నేను నిజముగా చెప్పుచున్నాను, నా అనుభవముతో చెప్పుచున్నాను. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణలో లీనము కానిదే ఏ వ్యక్తి నిజమైన పుణ్యము చేయులేడు, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందలేడు, గొప్ప పవిత్రత కలిగిన ఆత్మ వరములు, శుభములు, జ్ఞానములు, సత్య స్వప్నములు పొందలేడు. దీని ఆధారము అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్ నుండి లభించును. قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِىْ يُحْبِبْكُمُ اللّٰهُ అల్లాహ్ తఆలా ఆచరణ, సజీవ నిదర్శనము నేనేనని వారనిరి. ఈ కాలములో అల్లాహ్ తఆలా నాతో సంభాషించును. నేను ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉనికిలో లీనమైపోయాను, వారిని అనుసరించాను, అప్పుడు అల్లాహ్ తఆలా ప్రేమపూర్వకముగాగా వ్యవహరించెను. వారు (అ) ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయిని కించపరచారని నిందించే వారితో వారిట్లనిరి. ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రేమాభిమానము, వారి సంపూర్ణ అనురణ వలన నాకీ స్థాయి లభించినది. తదనంతరం తన ప్రియున్ని ప్రేమించినందుకు అల్లాహ్ తఆలా కూడ కరుణించెను. ఈ సంపూర్ణ విధేయత ఫలితముగా అల్లాహ్ తఆలా వారికి అప్పగించిన కార్యము గురించి వారిట్లు తెలిపిరి. కనుమరుగైన ఆంహ|జ్రత్ సల్లల్లాహు అలైహి

వసల్లం వైభవమును మరల స్థాపించుటకు పవిత్ర ఖుర్ఆన్ సత్యములను ప్రపంచానికి తెపుటకు నేను పంపబడ్డానని వారు తెలిపిరి. ఈ పనులన్ని జరుగుచున్నవి. కాని కనులు మూసుకున్న వారు చూడలేరు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. గొప్ప అనుగ్రహము కొరకు అల్లాహ్ తఆలా ఒకే మార్గమును తెరిచెను. అనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత వహించవలెను. ఈ సూక్తిలో అల్లాహ్ తఆలా స్పష్టముగా తెలిపెను. قُلْ إِنْ كُنْتُمْ تُحِبُّونَ اللهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللهُ అనగా నన్ను అనుసరించుము అల్లాహ్ మిమ్ములను మిత్రులుగా చేసుకొనును. నామ మాత్రముగా ప్రార్థన చేయగలరని దీని భావము కాదు. ఇదే ధర్మ వాస్తవమైనచో ప్రార్థన ఏమగును. ఉపవాసమేమగును. స్వయముగా తామే ఒక విషయమును వీడి మరో విషయమును పాటించినట్లనగును. ఆచరాముగా నమాజులు చేయక వాటి హక్కుల ప్రకారము చేయుము. వాటి సమయములను పాటించుట తప్పనిసరి. అల్లాహ్ తఆలా సమక్షములో నలిచినట్లు ప్రార్థన చేయుము. లేనిచో ఇవన్ని నామమాత్రపు ప్రార్థనలగును. ఇది మాత్రమే ఇస్లాం కాదు. మేక వలె తల వంచుటయే ఇస్లాం అనబడును. నా మరణము, నా జీవితము, నా నమాజ్, నా త్యాగములన్ని అల్లాహ్ కొరకే, అందరి కంటే ముందు నేను నా తల వంచుచున్నానని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి. కనుక నిజమైన అనుచరులు తమ ప్రార్థన ప్రామాణికమును కూడ పెంచుకుంటారు, కనుక మనలోని ప్రతి ఒక్కరు ఈ కోణములో కూడ ఆత్మ పరిశీలన చేసుకోవలెను. లేనిచో అనుసరణ అను మన ప్రకటన కూడ నిరాధారమైపోవును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఒకటి ప్రార్థన విధానములు గలవు, రెండవది సద్గుణములు. నిజమైన అనుసరణ అనగా పవిత్ర ఖుర్ఆన్‌లో ప్రస్తావించబడిన సద్గుణములను అలవర్చుకొనుటయే. హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్హా ఇట్లనిరి. كَانَ خُلُقُهُ الْقُرْآن వారి సద్గుణములను చూడదలచినచో పవిత్ర ఖుర్ఆన్ పఠించుము. అదే అందుకు వివరణ. ఈ కోణములో కూడ మనము పవిత్ర ఖర్ఆన్ పఠించవలసిన అవసరమున్నది. ఇతరులకు చెప్పే ముందు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించిన తరువాత పవిత్ర ఖుర్ఆన్‌ను మనమెంత వరకు ఆచరించుచున్నాము. ఇది కూడ బైఅత్‌లో ఒక భాగమే. మనము సత్యమును ఎంత వరకు పాటించుచున్నాము. న్యాయమును ఎంత వరకు అవలంభించుచున్నాము. ప్రజా హక్కుల చెల్లింపులో మనమెంత వరకు కృషి చేయుచున్నామని మనము ఆత్మ పరిశీలన చేసుకోవలెను.

ప్రతి ఒక్క వ్యక్తి స్వయాన అల్లాహ్ తఆలాను కలిసే స్థోమతి కలిగిలేదు. ఇందుకు మధ్యస్థము అవసరము. ఆ మధ్యస్థము పవిత్ర ఖుర్ఆన్, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లమే. కనుక వారిని వీడిన వ్యక్తి ఎన్నడు సఫలము కాలేడు. మానవుడు వాస్తవనాకి బానిస. యజమాని ఆదేశించినట్లు చేయడమే బానిస పని. కనుక ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా శుభము పొందదలచినచో వారికి బానిసలగుము. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా ఇట్లనెను. قُلْ يٰعِبَادِيَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰٓى اَنْفُسِهِمْ అనగా తమ ప్రాణములపై దౌర్జన్యము చేసిన ఓ నా దాసులారా! ఇక్కడ దాసులనగా బానిసలు, ప్రాణులు కాదు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం దాసులగుటకు వారిపై దురూద్, సలాం పంపగలరు. వారి ఏ ఆదేశము పట్ల అవిధేయత వహించకుము. ఆదేశించిన ప్రకారము అన్నిటిని పాటించుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను పాటించి మాత్రమే అల్లాహ్ తఆలా ప్రీతి పొందవచ్చును. ప్రజలు వివిధ దురాచారములలో మునిగిపోయారు. ఎవరైనా మృతి చెందినచో రక రకాల దురాచారములు చేయబడును. వాస్తవానికి మృతుని కొరకు దుఆ చేయవలెను. దురాచారములను పాటించుట వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విభేధించడమే కాక వారిని కించపరచినట్లగును. అనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తక్కువగా భావించిరి. తక్కువగా భావించనిచో దురాచాములను ఏర్పాటు చేయవలసిన అవసరమేముండును.

మరో చోట వారు అలైహిస్సలాం ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకున్నను మోక్షము లభించునని అనేవాడు అసత్యుడు. అల్లాహ్ తఆలా మనకు బోధించినది దీనికి విరుద్ధముగా గలదు. అల్లాహ్ తఆలా ఇట్లనెను. قُلْ إِنْ كُنْتُمْ تُحِبُّونَ اللهَ فَاتَّبِعُونِي يُحْبِبْكُمُ اللهُ ఓ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకిట్లు తెలుపుము. మీరు అల్లాహ్‌ను ప్రేమించుచున్నచో నన్ను అనుసరించుము. తద్వారా మీరు అల్లాహ్ ప్రీతిపాత్రులుగా మారగలరు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించనిదే ఎవరు మోక్షము పొందలేరు. ఆంహజ్రత్

సల్లల్లాహు అలైహి వసల్లంను ద్వేషించేవారు క్షేమంగా యుండలేరు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఖుల్ ఇన్ కున్తుమ్‌తో హ(జ్రత్ ఈసా అలైహిస్సలాం మరణమును కూడ ఎంతో చక్కగా హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిరూపించిరి. అరబ్బులు ఇప్పటి వరకు హ(జ్రత్ ఈసా అలైహిస్సలాం ఆకాశములో యున్నారని నమ్ముతారు. చాలా గట్టి నమ్మకము గలదు. దీనిని ఖండించుచు వారిట్లనిరి. వారి సల్లంను అనుసరించినవారే నా దృష్టిలో విశ్వాసలనబడుతారు. వారే గొప్ప స్థాయికి చేరుతారు. అల్లాహ్ తఆలా స్వయముగా ఇట్లు తెలిపెను. قُلۡ اِنۡ كُنۡتُمۡ تُحِبُّوۡنَ اللّٰهَ فَاتَّبِعُوۡنِیۡ یُحۡبِبۡكُمُ اللّٰهُ అనగా మీరు అల్లాహ్ తఆలాను (పేమించుచున్నచో నన్ను అనుసరించుము. తద్వారా మీరు అతని (పీతిపా(తులగుదురు. (పియుని కర్మతో సంబంధమేర్పడుటను (పేమ ఆశించును. వారి సున్నత్‌లో ఒకటి ఏమనగా వారు మృతి చెందిరి. వారు మరణించినప్పుడు మరెవరు (బతికి యుండగలరు. లేదా (బతుకుటకు ఆశించగలరు. లేదా మరొకరు జీవించియుండాలని కోరును. వారిట్లనిరి. తమ మానసిక కోరికలను అణచిపెట్టుకోవడమును (పేమ ఆశించును. నేనెవరి సమాజములో యున్నానని ఆలోచించవలెను. ఈ పరిస్థితిలో హ(జ్రత్ ఈసా అలైహిస్సలాం ఇప్పటి వరకు (బతికియున్నారని విశ్వసించేవారు వారి సల్లల్లాహు అలైహి వసల్లంతో (పేమానురాగ (పకటన ఎట్లు చేయగలడు.

హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నా విశిష్టతతో కాక అల్లాహ్ తఆలా శుభముతో మా(తమే నా కంటే ముందు సందేశహరులు, (పవక్తలు, దైవ (పియులకు (పసాదించబడిన వరములో సంపూర్ణ భాగము పొందినాను. యజమాని, నాయకుడు, (పవక్తలకే గర్వ కారణము, సర్వోత్తమ వ్యక్తి, మహా (పవక్త హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలలో నడవనిచో నాకీ వరము లభించుట అసాధ్యము. నేను పొందినదంతయు వారి అనుసరణ ఫలితమే. (పవక్త సల్లల్లాహు అలైహి వలసల్లంను అనుసరించనిదే మానవుడు దేవుని వరకు చేరలేడని, సంపూర్ణ జ్ఞానము పొందలేడని నేను సత్యమైన, సంపూర్ణ అవగాహనతో తెలుసుకున్నాను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. వారు హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణ అభిమానులై, వారిని అనుసరించేవారు. దాని ఫలితముగనే అల్లాహ్ తఆలా వారిని (పేమించెను. మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్, ఛాయ (పవక్తగా వారిని సత్కరించెను.

ఖుత్బా చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. వారిని నమ్మిన తరువాత వారిని గౌరవించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అను(గహించుగాక! హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను సంపూర్ణముగా అనుసరించేవారిగా చేయును గాక! తమ తమ స్థోమతి మేరకు ఆఁహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసురించుటకు (పతి ఒక్కరిని అను(గహించుగాక! ఆఁహ(జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ నిజమైన (పేమికున్ని గుర్తించు భాగ్యము ముస్లిములకు కూడ కలిగించుగాక!

★★★

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Hafiz Syed Rasool Niyaz, Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................